teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 102 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 20 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

సచివాలయం పరిసర ప్రాంతాల్లో

## డ్రోన్లకు 'నో ఫ్లై జోన్'

ఈ మేరకు ఆర్ అండ్ బీ తాజాగా ఉత్తర్వులు జారీ




02



ఫోన్ ట్యాపింగ్ కేసుపై

## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

సీబీఐకి అప్పగించాలని యోచన

.. వివరాలు 2లో



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కి

## బుద్ధి చెప్పాలి

కాంగ్రెస్, బీజేపీలపై కేటీఆర్ విమర్శలు

.. వివరాలు 2లో



## హైదరాబాదులో భారీ వర్షాలు

అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్

లోతట్టు ప్రాంతాల ప్రజల ఫిర్యాదులకు స్పందించాలి

.. వివరాలు 2లో




ఇందిరమ్మ ఇండ్ల పథకంలో

# అక్రమాలపై ఉక్కుపాదం



అధికారుల సస్పెన్షన్, క్రిమినల్ కేసులకు ఆదేశం

నిధులు బకాయిల కింద జమ చేసుకున్న బ్యాంకులపై చర్యలు

లంచం అడిగితే టోల్ ఫ్రీ 18005995991కి కాల్ చేయండి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కఠిన హెచ్చరిక

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు మరియు చెల్లింపుల్లో అవినీతికి పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గట్టిగా హెచ్చరించారు.

02

గుర్తింపులేని రిజిస్టర్డ్ పార్టీలపై

## ఎన్నికల సంఘం మరోసారి చర్యలు

474 రాజకీయ పార్టీలు జాబితా నుండి తొలగింపు

ఈ మేరకు ఎన్నికల సంఘం ప్రకటన




న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): గుర్తింపు లేని రిజిస్టర్డ్ పార్టీలపై ఎన్నికల సంఘం మరోసారి చర్యలు తీసుకుంది. ఈసీ వద్ద నమోదు చేసుకుని గత ఆరేళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయకపోవడం సహా పలు నిబంధనలను ఉల్లంఘించి నందుకు గాను 474 రాజకీయ

మిగతా 2 లో



02

మావోయిస్టు పార్టీలో

## విభేదాలు

- శాంతి చర్చలు Vs ఆయుధాల విరమణ
- సాయుధ పోరాట విరమణపై భిన్న స్వరాలు
- అభయ్ ప్రకటనపై పార్టీ తీవ్ర అభ్యంతరం

కండువా కప్పినంత మాత్రాన

## పార్టీ మారినట్లు కాదు

ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మిగతా 2 లో



06

## పార్టీలు మారడం బట్టలు మార్చుకున్నంత ఈజీ కాదు

పార్టీ మార్పు ప్రచారంపై ఈటల రాజేందర్ క్లారిటీ

ఎక్స్ వేదికగా స్పందించిన ఈటెల

ఆర్టీసీ టికెట్ ధరల పెంపుపై

## టీజీఎస్ఆర్టీసీ క్లారిటీ

- ప్రత్యేక బస్సుల్లో మాత్రమే ఛార్జీల సవరణ
- రెగ్యులర్ బస్సుల ఛార్జీలలో ఎలాంటి మార్పు ఉండదు
- ఛార్జీలు పెంపు ప్రచారం అవాస్తవం
- ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ స్పష్టం



02



## అభివృద్ధి పనులకు ప్రాధాన్యత

- అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి
- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, క్యాపిటల్ వర్క్స్ సబ్ కమిటీ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): అభివృద్ధి పనులను శాఖల వారీగా ప్రాధాన్యత క్రమంలో రేషనలైజేషన్ చేసుకొని రావాలని డిప్యూటీ సీఎం, సబ్ కమిటీ చైర్మన్ భట్టి అన్నారు. శుక్రవారం

మిగతా 2 లో



06

## ముస్లిం మైనార్టీలకు రెండు కొత్త పథకాలు

ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు పోర్టల్ ఏర్పాటు

మునుగోడు అభివృద్ధిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## కొత్త డిమాండ్

యెన్నం శ్రీనివాసరెడ్డి వ్యాసాన్ని ప్రస్తావిస్తూ ట్వీట్



5

బీసీలంటే అంత

## చులకనా..?




- ఏం చేస్తారులే అన్న పట్టింపులేని తనమా..
- పూటకో ప్రకటనతో బీసీ బిడ్డలను వంచిస్తున్నారు
- బీసీ రిజర్వేషన్లపై రేవంత్ సర్కార్‌పై విమర్శలు
- ఎక్స్ వేదికగా సంచలన ట్వీట్.. కవిత ఆగ్రహం వ్యక్తం

06

# ఇందిరమ్మ ఇండ్ల పథకంలో "అక్రమాలపై ఉక్కుపాదం"

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇళ్ల మంజూరు మరియు చెల్లింపుల్లో అవినీతికి పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గట్టిగా హెచ్చరించారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పంలో భాగంగా చేపట్టిన ఈ పథకంలో అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. గత వారం హౌసింగ్ కార్పొరేషన్‌లో ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల కాల్‌సెంటర్ (టోల్-ఫ్రీ నెంబర్ 1800-599-5991) కు వచ్చిన ఫిర్యాదులపై మంత్రి శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి గౌతమ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సిజిజి) ఏడీజీ సంగ్రామ్ సింగ్ పాటిల్ పాల్గొన్నారు.



**కీలక నిర్ణయాలు, తక్షణ చర్యలు**

సమీక్ష సందర్భంగా ఫిర్యాదులను పరిశీలించిన మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. లంచం డిమాండ్ చేసిన వారిపై కఠిన చర్యలు లబ్ధిదారుల నుంచి లంచం అడిగిన ఇందిరమ్మ కమిటీ సభ్యులను తక్షణం తొలగించి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సూర్యాపేట జిల్లాలోని పోలుమల్ల గ్రామంలో ఒక లబ్ధిదారుడి నుంచి ₹10,000 డిమాండ్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సత్తెయ్యను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, జనగాం జిల్లా, దేవరుప్పల మండలం, పడమటి తండాలో ₹30,000 డిమాండ్ చేసిన పంచాయతీ సెక్రటరీ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడి పాత్రపై 24 గంటల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

**అధికారుల సస్పెన్షన్**

ఇండ్లు మంజూరు కాకుండానే లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేసిన ఖమ్మం, జగిత్యాల, కొత్తగూడెం, ఆదిలాబాద్ జిల్లాల నలుగురు గ్రామ పంచాయతీ సెక్రటరీలను తక్షణం సస్పెండ్ చేసి, పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు.

**బ్యాంకులపై చర్యలు**

ఇండ్ల కోసం ఇచ్చిన నిధులను పాత బాకీల కింద జమ చేసుకుంటున్న బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని, దీనిపై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి లేఖ రాయాలని హౌసింగ్ ఎండీని ఆదేశించారు. ఈ చర్యలను సహించబోమని మంత్రి గారు స్పష్టం చేశారు.

**ఆధార్ అనుసంధానం సమస్యల పరిష్కారం**

లబ్ధిదారుల ఆధార్ నెంబర్ ఆధారంగా చెల్లింపుల్లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఈనెల 25వ తేదీలోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. దసరా పండుగ లోపు చెల్లింపులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. అలాగే, త్వరలో లబ్ధిదారులే స్వయంగా తమ వివరాలు సరిచేసుకునేందుకు వీలుగా ఒక యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

**పేదలను వేధిస్తే క్రిమినల్ కేసులు**

ఇందిరమ్మ ఇండ్ల పథకం విషయంలో లబ్ధిదారులను ఇబ్బంది పెట్టి డబ్బులు వసూలు చేస్తే, ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి గారు ఆదేశించారు. కాల్‌సెంటర్‌కు వచ్చే ఫిర్యాదులను వెంటనే సంబంధిత జిల్లా కలెక్టర్, ఎస్పీలకు పంపడంతో పాటు, సచివాలయంలోని తమ కార్యాలయానికి కూడా పంపించాలని సూచించారు. ఈ ఫిర్యాదులపై తమ కార్యాలయం కూడా నిఘా ఉంచుతుందని తెలిపారు.

"లంచం అడిగితే టోల్-ఫ్రీ నెంబర్ 1800-599-5991 కు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే, 24 గంటల్లోనే కఠిన చర్యలు తీసుకుంటాం" అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేద ప్రజలకు భరోసా ఇచ్చారు.

## కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు

మొదటి పేజీ తరువాయి



కండువా కప్పినంత మాత్రాన ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. శుక్రవారం కూడా చాలా మందికి కండువాలు కప్పానని అన్నారు. కప్పిన కండువాలో ఏముందో వారికే తెలియదని చెప్పారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల వేతనాల నుంచి రూ.5 వేలు ఇప్పటికీ బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయి అంతేగాకుండా బీఆర్ఎస్‌కు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని నిండు అసెంబ్లీలో హరీష్ రావు ఆన్‌రికార్డ్ చెప్పారని సీఎం రేవంత్ గుర్తుచేశారు. ప్రస్తుతం కేసీఆర్ కుటుంబంలో అధికారం, ఆస్తి పంచాయతీ నడుస్తోంది. కవితను బయటకు వెళ్లగొట్టింది కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులే. వారి కుటుంబ పంచాయతీ నాకు ఎలాంటి సంబంధం లేదు. కేసీఆర్ ఉద్యమం భావద్వేగం పేరిట అనేకమంది పిల్లలను పొట్టను పెట్టుకున్నాడు. ఆ ఉసురు ఇప్పుడు తాకింది. అందుకే కుమార్తె దూరమైంది. గతంలో నా కూతురు పెళ్లికి వెళ్ళనివ్వకుండా అడ్డుకున్నారు. కర్మ ఎవరినీ వదిలిపెట్టదు" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు కాళేశ్వరం కేసును సీబీఐకి ఇస్తే 48 గంటల్లో విచారణ చేయిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. కానీ ఇప్పటివరకు దానిపై మాట్లాడటం లేదు. ఫోన్ టాపింగ్ అంశం హైకోర్టులో ఉందని లేదంటే దాన్ని కూడా సీబీఐకి ఇచ్చే వాళ్ళం అని సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## అభివృద్ధి పనులకు ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్, క్యాపిటల్ వర్క్స్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు సబ్ కమిటీ సభ్యులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. 1:3 శాతం చొప్పున ప్రతిపాదనలు తీసుకురావాలని, ప్రతిపాదనల సంఖ్య ఎక్కువగా ఉంటే సంవత్సరాల వారిగా ప్రాధాన్యత క్రమంలో విభజన చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. సూచించిన మేరకు అన్ని శాఖల ప్రధాన కార్యదర్శులు వారంలోగా పూర్తిస్థాయి ప్రతిపాదనలతో సమావేశానికి రావాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. రోడ్ల పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సబ్ కమిటీ సభ్యులు ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖలో వచ్చిన ప్రతిపాదనలను సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు వివిధ శాఖల కార్యదర్శులు పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం పరిసర ప్రాంతాల్లో




హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర సచివాలయం పరిసర ప్రాంతాల్లో డ్రోన్లకు 'నో ఫ్లై జోన్' గా ప్రకటించింది. ఈ మేరకు ఆర్ & బీ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సచివాలయం చుట్టూ డ్రోన్ల ఎగరవేత పూర్తిగా నిషేధం కానుంది. ఇందుకోసం ప్రత్యేకంగా NO FLY ZONE FOR DRONES అనే సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## హైదరాబాదులో భారీ వర్షాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు, తీసుకుంటున్న చర్యలపై జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్ ,హెల్త్ వివిధ విభాగాల అధికారులతో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రేటర్ వ్యాప్తంగా గత మూడు రోజులుగా తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం, ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల నుండి పిర్యాదులు అందితే వెంటనే స్పందించాలని అన్నారు. అందుబాటులో ఉంచిన టోల్ ఫ్రీ నెంబర్‌లు టీవీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వాహనదారులు జాగ్రత్తగా వెళ్ళేలా అక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. భారీ వర్షం కురిసినప్పుడు వరద నీరు వెళ్లే మ్యాన్ హోల్‌ల వద్ద జీహెచ్ఎంసీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలన్నారు. విద్యుత్ స్తంభాల, విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ మొబైల్ మెసేజ్‌ల రూపంలో సందేశాలు పంపాలని అన్నారు. తీవ్రత అధికంగా ఉన్నప్పుడు అత్యవసరం అయితేనే బయటకు రావాలని, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాగునీటి సరఫరా అయ్యే సమయంలో కచ్చితంగా మంచినీటి నాణ్యతను పరీక్షించాలని, తాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. నగర ప్రజలు ఎట్టి పరిస్థితులలోను మ్యాన్ హోల్ మూతలు తెరవ కూడదన్నారు. హైడ్రా, జిహెచ్ఎంసి, పోలీసు, ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని కోరారు.

## ఆర్టీసీ టికెట్ ధరల పెంపుపై టీజీఎస్ఆర్టీసీ క్లారిటీ




హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): పండగుల నేపథ్యంలో బస్సు టికెట్ ఛార్జీలను పెంచినట్లు జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. టికెట్ ఛార్జీలు పెరిగాయనే ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రధాన పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే సర్వీసులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరిస్తుందని పేర్కొంది. స్పెషల్ బస్సుల్లో మాత్రమే సాధారణ చార్జీలో 50 శాతం వరకు సవరణ అమల్లో ఉంటుందని వివరించింది. టీజీఎస్ఆర్టీసీలో 2003 నుంచి ఈ పద్ధతి ఆనవాయితీగా వస్తోందని, ఇప్పుడే స్పెషల్ బస్సుల్లో కొత్తగా చార్జీలను సవరణ చేస్తున్నట్లు కొందరు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికింది. ప్రధాన పండుగులైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది, తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తుంటారు. ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుంది. రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళ్తుంటాయి. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 50 శాతం వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. టీజీఎస్ఆర్టీసీలో ప్రస్తుతం 10 వేల వరకు బస్సులు సేవలందిస్తున్నాయి. పండుగ సమయాల్లో రద్దీకి అనుగుణంగా ప్రతి రోజు సగటున 500 నుంచి 1000 వరకు స్పెషల్ బస్సులను మాత్రమే సంస్థ నడుపుతుంది. ఆ స్పెషల్ బస్సుల్లో మాత్రమే జీవో ప్రకారం ఛార్జీల సవరణ ఉంటుంది. మిగతా రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ఇప్పుడు కూడా స్పెషల్ బస్సులను సంస్థ నడుపుతోంది. రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 20తో పాటు 27 నుంచి 30 తేదివరకు వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6 వ తేదిల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే చార్జీల సవరణను సంస్థ చేయనుంది. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు చేయలేదు. పండుగల సమయాల్లో నడిచే అన్ని బస్సుల్లోనూ చార్జీలను సవరించారని కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేస్తోంది.

## గుర్తింపులేని రిజిస్టర్డ్ పార్టీలపై "ఈసీ మరోసారి చర్యలు"

మొదటి పేజీ తరువాయి

పార్టీలను జాబితా నుంచి తొలగించినట్టు శుక్రవారం ప్రకటించింది. రెండో దశలో ఈ నెల 18న 474 పొలిటికల్ పార్టీలను లిస్ట్ నుంచి తీసివేశాం. ఆయా పార్టీలు గత ఆరేళ్లుగా ఎటువంటి ఎన్నికల్లోనూ కంటెస్ట్ చేయలేదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని పేర్కొంది. దీంతో రెండు నెలల్లో జాతితా నుంచి తొలగించిన రాజకీయ పార్టీల సంఖ్య 808కి చేరుకుంది. అంతకుముందు ఆగస్టు 9న ఎలక్షన్ కమిషన్ 334 పార్టీలను రద్దు చేసింది. మొత్తం దేశ వ్యాప్తంగా 2520 గుర్తింపు లేని రిజిస్టర్డ్ పార్టీలుండగా తాజా తొలగింపుతో ఈ సంఖ్య 2046కు తగ్గింది. వీటితో పాటు ప్రస్తుతం ఆరు జాతీయ పార్టీలు, 67 ప్రాంతీయ పార్టీలున్నాయి. కాగా, ఒక పార్టీ ఆరు సంవత్సరాలు ఎన్నికల్లో పోటీ చేయకపోతే ఈసీ రూల్స్ ప్రకారం ఆ పార్టీ రిజిస్ట్రేషన్ రద్దు చేయొచ్చు. సదరు పార్టీకి నోటీసులు జారీ చేసిన అనంతరం ఈ చర్యలు తీసుకుంటున్నది.

## మావోయిస్టు పార్టీలో విభేదాలు

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): మావోయిస్టు పార్టీ లోపల విభేదాలు మళ్లీ బహిర్గతమయ్యాయి. కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ ఇటీవల విడుదల చేసిన సాయుధ పోరాట విరమణ ప్రకటనపై మావోయిస్టు నాయకత్వం తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు జగన్ అనే పేరుతో కేంద్ర కమిటీ తరఫున రెండు పేజీల లేఖ విడుదల చేశారు. ఆ లేఖలో అభయ్ చేసిన ప్రకటన పూర్తిగా వ్యక్తిగతమని, పార్టీకి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా శాంతి చర్చల కోసం పార్టీ తరఫున ప్రతిపథనలు జరుగుతున్నప్పటికీ, ఆయుధాలను వదిలివేయడం, సాయుధ పోరాటానికి ముగింపు పలకడం వంటి ఏకపక్ష నిర్ణయాలు పార్టీకి నష్టం కలిగించే ప్రయత్నాలుగా పేర్కొన్నారు. జగన్ విడుదల చేసిన లేఖలో, ఈ ఏడాది మార్చి నుండి మేము శాంతి చర్చల కోసం ప్రయత్నాలు చేస్తున్నాం. ఆపరేషన్ కాగర్ నిలిపివేసి, శాంతియుత వాతావరణంలో చర్చలు జరగాలని మా డిమాండ్. అయితే పార్టీ చర్చలు లేకుండా, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకుని ప్రకటనలు చేయడం అనర్థం అని హెచ్చరించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు కొందరు అనారోగ్యం కారణంగా లొంగిపోతున్నారని, శాంతి చర్చలపై అభిప్రాయాలు పంపించాలంటూ అభయ్ ఇచ్చిన మెయిల్ అడ్రస్ ఎటువంటి అర్థం ఉండదని లేఖలో పేర్కొన్నారు. ఇలాంటి ప్రకటనలు చేసే వారు పార్టీ అనుమతి తీసుకుని ఉంటే బాగుండేది. కానీ ఆయుధాలు వదిలేస్తామని ఏకపక్షంగా ప్రకటించడం తీవ్రంగా అభ్యంతరకరమైందే కాకుండా పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడం అని జగన్ లేఖలో స్పష్టం చేశారు. ఈ లేఖతో మావోయిస్టు పార్టీలో ఉన్న లోతైన విభేదాలు మళ్లీ బహిర్గతమయ్యాయి. ఒకవైపు శాంతి చర్చలపై ఆసక్తి చూపుతున్నా, మరోవైపు ఆయుధాలు పూర్తిగా వదిలివేయడంపై మాత్రం అంగీకారం కరువైనట్లు కనిపిస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసుపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కి అప్పగించాలని ఆలోచన చేస్తోంది. ఇప్పటికే సిట్ దర్యాప్తును పరిశీలించడంతో పాటు కేసును సీబీఐకి అప్పగించే విషయంలో సాధ్యాసాధ్యాలపై న్యాయ నిపుణులతో కూడా సలహాలను ప్రభుత్వం పెద్దలు తీసుకుంటున్నట్లు సమాచారం. అయితే, మావోయిస్టుల పేరుతో సామాన్యుల ఫోన్ నంబర్లను ఇచ్చి టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియాను తప్పుదోవ పట్టించడం, కేంద్ర మంత్రులు, ప్రముఖ న్యాయవాదులు అనే తేడా లేకుండా ఏకంగా రాష్ట్రాల గవర్నర్ల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నేపథ్యంలో కేసు సీబీఐ దర్యాప్తు అనివార్యమని ప్రభుత్వం భావిస్తోంది. అదేవిధంగా కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు మాజీ ఐపీఎస్ అధికారి కావడం, ఆయన విచారణకు సహకరించకపోవడంతో, ఫోన్ ట్యాపింగ్‌పై ఆదేశాలు ఇచ్చి వారి పేర్లను ఇప్పటి వరకు బయటపెట్టపోట్టలేదు. దీంతో ఈ కేసు సీబీఐకి అప్పగించేందుకు గాను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆధ్వర్యంలో డీజీపీ జితేందర్ కేంద్ర హోంశాఖకు లేఖ రాసేందుకు సిద్ధం అవుతున్నట్లుగా తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలి



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సురుకు పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఎర్రగడ్డ డివిజన్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందని కామెంట్ చేశారు. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన రేవంత్ సర్కార్‌కు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని అన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని అన్నారు. కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకారుగాల్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. తెలంగాణ రక్షగా, గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఉమ్మడి లక్ష్యమని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్‌ను ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్‌బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందని అన్నారు. రేవంత్ సర్కార్ చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదని గీతక్క, సీతక్క, సురేఖ అక్కలు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచరే రేవంత్ ప్రభుత్వమని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ 'ఓట్‌చోర్' అంటున్న మోడీని, మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్నాడని ఎద్దేవా చేశారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్‌ను ప్రశంసించిన రేవంత్, వేట కుక్క అన్న సీబీఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు. దేశంలోని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్ఎస్ ఓటు వేసిందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటే ముందు రేవంత్ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తు చేశారు. ఇలా ఎందుకు చేశారో చెప్పాలని.. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ మంత్రులు, నేతలను ముస్లింలు నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రలో తొలిసారి ముస్లిం మంత్రి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# చేతగాని ప్రభుత్వం రైతన్న ఆగమాగం అవుతుండు

**220 యూరియా బస్తాలకు, రమ్మన్నది 400 మందికి పైగా రైతులను సరిపడా యూరియా లేదని తెలిసి రైతులను లైన్లో నిలబెట్టిన ప్రభుత్వం**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**



శాయంపేట, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): గోదాంకి వచ్చిన యూరియా స్టాక్ 220 బస్తాలు అయితే 400 మందికి పైగా రైతులను, ఉదయం నుండి లైన్లో నిలబెట్టి ఇప్పుడు యూరియా బస్తాలు, అయిపోయాయి అనడం సమంజసం కాదని, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఈ చేతకాని ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. శాయంపేట మండల పర్యటనలో భాగంగా పత్తిపాక గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలల్లో ఏర్పాటు చేసిన యూరియా పంపిణీ కార్యక్రమాన్ని సందర్శించారు. రైతులు రమణారెడ్డిని చూసి వారి గోడు వెళ్ళబోసుకున్నారు. పొద్దున్న వచ్చి నిలబడితే,కనీసం ఒక్క యూరియా బస్తా కూడా ఇవ్వలేదు, అని కన్నీటి పర్యంతమయ్యారు.

# దశ దిన కార్యక్రమానికి హాజరైనా కాంగ్రెస్ నాయకులు



వెంకటాపూర్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా రామప్ప వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామంలో గుండెల్లి చంద్రయ్యా కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా, వారి దశదిన కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొచ్చు అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముడిగడుపుల సాంబయ్యా, బొచ్చు సమ్మయ్య, గుండెల్లి సమ్మయ్య, గుర్రం రమేష్, గుండెల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై అదనపు సీఈఓ కమిక్ష



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎన్నికల సంగం కార్యాలయం నుండి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం ఓటరు జాభితాపై స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్ర ఎన్నికల సంగం సూచన మేరకు బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ, సూపర్ వైజర్లుతో క్రమం తప్పక సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ పూర్తి చేసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు ఈ నెల 24వ తేదీ వరకు స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసు,

ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే లతో కలిసి పోలీసు, రెవెన్యూ, టీజిఎండీసీ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. కొందరు అక్రమార్కులు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో తప్పుడు పత్రాల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేపట్టి అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. అక్కడక్కడ పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని అయినప్పటికీ ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ కట్టడాలకు ఇసుక ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ రంగ సంస్థల కోసం ఇసుక రవాణా కు టీ.ఎస్.ఎం.ఐ.డి.సి ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఇసుకతో పాటు మట్టికి కూడా అనుమతులు ఇవ్వాలని

నియోజకవర్గంలో పరిశ్రమల నిర్మాణానికి సైతం ఇసుక ఉచితంగా అందించాలని తెలిపారు.

పంచాయతీ సెక్రటరీలు, ఇందిరమ్మ ఇళ్లకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. శాయంపేట మండలం నుండి స్థానిక పంచాయతీ కార్యదర్శి నుండి అనుమతితో ఉచితంగా పొందాలన్నారు. రాజకీయ పలుకుబడులు, ఒత్తిడులు ఎన్ని ఉన్న ఖచ్చితంగా అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. తహసీల్దార్లు అక్రమ ఇసుక దంపులను సీజ్ చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి వేలం వేయాలని అన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఇసుక నిల్వలు ఏర్పాటు చేయడం జరిగిందని

ప్రభుత్వం కేటాయించిన ధర ప్రకారం మాత్రమే అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రత్యేకంగా పంచాయతీ సెక్రటరీలకు రశీదు పుస్తకాలు ఈ నెల 25 వ తేదీ వరకు పంపిణీ చేయాలని మండలాలలో పోలీస్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో టామ్ టామ్ వేయించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వ యంత్రాంగం పటిష్ఠ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇసుక రవాణా 24 తేదీ నుండి ఇసుక రవాణాకు కూపన్లు అందిస్తామన్నారు. అక్రమ ఇసుక రవాణాను, ఇసుక దంపులపై కచ్చితంగా కేసుకు నమోదు చేయాలని అన్నారు. పంచాయతీ సెక్రెటరీలు గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో ఎంపిడిఓలకు బాధ్యత అప్పగిస్తామని తెలిపారు. ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటలకు వరకు ఉచిత రవాణాకు అనుమతులు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, రవాణా శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలో ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అవగాహనకు దండోరా వేయాలని అన్నారు.ఇసుక దంపులను జిల్లా కలెక్టర్ సమక్షంలో వేలం జరగాలని సూచించారు. యూరియా అక్రమంగా రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వ్యవసాయ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మైనింగ్ ఎడి జయరాజ్, తహాశీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# రేగొండకు ఈనెల 24న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక

**వికలాంగుల చేయూత పెన్షన్దార్ల సన్నాహ సదస్సును విజయవంతం చేయండి**

**మడిపల్లి శ్యాంబాబు మాదిగ ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి**





రేగొండ మండలం, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం జూబ్లీ నగర్ గ్రామంలో మండల ఇన్చార్జి దోర్నాల రాజేందర్ మాదిగ, ఆధ్వర్యంలో వికలాంగుల వృద్ధుల వితంతువుల పెన్షన్ దార్ల సమావేశం అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మడిపల్లి శ్యాంబాబు మాదిగ, హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు, వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు, పెంచి ఇస్తామని, మాట ఇచ్చి, రెండు సంవత్సరాలు గడిచిన, ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా, దాటి వేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీయడానికి, ఈనెల 24వ తేదీన రేగొండ మండల కేంద్రంలో జరగబోయే, వికలాంగుల చేయిత పెన్షన్ దార్ల సన్నాహ సదస్సుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,అన్నగారు వస్తున్నారు అని అన్నారు. అదేవిధంగా మాట్లాడుతూ రేగొండ మండలంలో ఉన్నటువంటి, అన్ని గ్రామాల నుండి వికలాంగులు, వృద్ధులు, విత్తంతులు, బీడీ, గీత, నేత, నూతన పెన్షన్ దారులందరూ పెద్ద ఎత్తున,పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మంద కిరణ్ మాదిగ రేగొండ మండల ఎంఆర్పిఎస్ నాయకులు, బొట్ల రమేష్ మాదిగ, వికలాంగులు, వీరెల్లి సమ్మయ్య, నాగవెల్లి సరోజన, కొంపెల్లి లత, కాజీపేట సమ్మయ్య,ఉజ్జల రాజయ్య, వికలాంగులు వృద్ధులు వితంతువులు తదితరులు పాల్గొన్నారు.

# తీరు మారని నీ రాత ప్రజలే రాస్తారు





**నిధులు తెచ్చే దమ్ములేక శిలాఫలకాలు వేసి ఏమార్చుతున్నావ్**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**

శాయంపేట, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండలం, కొప్పుల గ్రామంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి నేను కొప్పుల గ్రామం నుండి పరకాల నేషనల్ హైవే మధ్యన చలివాగు పై బ్రిడ్జి నిర్మాణం కొరకు %యూణఖీ% 2023-24 నుండి రూ.574 లక్షలు మరియు కొప్పుల గ్రామం నుండి పరకాల వరకు బిటీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.585 లక్షలు మంజూరు చేయించి, టెండర్లు పిలిచి, పనులు ప్రారంభించడం, జరిగింది. జరుగుతున్న పనులను ఆపివేసిన ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నీకు సిగ్గుగా ఉందా నేను నిధులు తెచ్చిన అంటూ మేము వేసిన శిలాఫలకాల పక్కనే శిలాఫలకాలు వేసి ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేయడం ఏంటని ఏద్దేవా చేసినారు. ఈ సందర్భంగా జోగంపల్లి గ్రామం నుండి మైలారం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు హుస్సేన్ పల్లి నుండి మైలారం వరకు వయా పెద్ద చెరువు కట్ట మీదుగా, కోటి అరవై లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులకు, నిధులు మంజూరు చేసి, పనులు ప్రారంభించడం జరిగింది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో, ఇష్టరాజ్యంగా పనులు చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకుల వ్యవసాయ భూమి ఉందని,రోడ్డు పక్కన ఉన్న చెరువుని ఆక్రమిస్తూ, రోడ్డు వేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులకు సహకరించని అధికారులను, ట్రాన్స్ఫర్ చేయిస్తూ, వారిపై కక్ష్య సాధింపు చర్యలు చేస్తున్నారు. అదే విదంగా ఎస్సిలకి, సంబంధించిన స్మశాన వాటికను కూడా ఆక్రమించుకున్నారు. అంటే అధికార పార్టీ నాయకులు, ఏదీ చేసిన మాఫ్ అనే ధోరణి నడుస్తుంది. కావున ఇరిగేషన్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు, సమన్వయంతో పనిచేయాలని, చెరువును ఆక్రమించిన, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు.

అనంతరం కొప్పుల గ్రామంలో వేసిన శిలా ఫలకాలను చూసి, శిలాఫలకాల మోజులో ప్రజలను, ఏమార్చుతున్నారు అంటూ చురకలు, అంటించాడు. వారి వెంట శాయంపేట మండల బిఆర్ఎస్ పార్టీ, నాయకులు, పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రభుత్వం ఉంది

## ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందాలి

## అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనుల్లో వేగం పెంచాలి



జనగామ జిల్లా, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నీటిపారుదల పనులు, యూరియా పంపిణీ లపై జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్, నీటిపారుదల చీఫ్ ఇంజనీర్ సుధీర్ లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. చుక్క నీరు కూడా వృధాకాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, దేవాదుల ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం నీరు ఎట్టి పరిస్థితుల్లోనూ వృధాకాకూడదని అధికారులకు సూచించారు. రిజర్వాయర్ల వారీగా సమీక్షిస్తూ ఆయా పరిధిలో చెరువులు కుంటలు నింపాలని ఇప్పటికే వర్షంతో నిండిన చెరువుల నీరు వృధా కాకుండా షటర్లు నిర్వహణ చేపట్టాలని తెలిపారు. నీటి నిర్వహణ తప్పనిసరిగా తెలియజేస్తూ నీటి పారుదల ఇంజనీరింగ్ అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకోని కార్యాచరణ రూపొందించుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో యూరియా పంపిణీ కై జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను శాసనసభ్యులు కడియం శ్రీహరి అధికారులను ప్రశంసించారు. ఇలాగే 10రోజుల పాటు వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో యూరియా పంపిణీ ప్రశాంతంగా కొనసాగించాలన్నారు. అధికారుల సహకారంతో తన నియోజకవర్గంలో రెండో పంటకు సాగునీరు అందిస్తానని యూరియా కొరత లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులను కోరారు. రాష్ట్రంలోనే జనగామ జిల్లాకు మంచి పేరు తేవాలని అధికారులను కోరారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సుహాసిని జనగామ స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్ డి.ఎస్ .వెంకన్న, వ్యవసాయ శాఖ అధికారిని అంబికా సోనీ తహసిల్దార్లు ఇంజనీరింగ్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా డేటా ఆధారంగా యూరియా పంపిణీ

## సొసైటీ 4 కేంద్రాలలో ఒకే రోజు 35 టన్నుల యూరియా పంపిణీ





మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానూసారం మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లికుదురు మండలంలో 4 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కేంద్రాలలో రైతులకు రైతు భరోసా డేటా ప్రకారం ముందస్తు సమాచారంను సొసైటీల ద్వారా, వ్యవసాయ శాఖ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్థానిక సిబ్బంది ద్వారా సమాచారం అందించి 35 మెట్రిక్ టన్నుల యూరియాను ఏకకాలంలో రైతులకు సక్రమంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో తహసిల్దార్ సీహెచ్. నరేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్, ఎస్.ఐ ch. రమేష్, సమస్త వ్యవసాయ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సరియైన వసతులు లేక విద్యార్థుల తిప్పలు

## బిఆర్ఎస్వి జిల్లా నాయకులు కొల్లోజు దిలీప్ కుమార్



భూపాలపల్లి, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని, ప్రభుత్వ పాఠశాలను, బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆకస్మితంగా, సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో, టిఆర్ఎస్వి జిల్లా నాయకులు, కొల్లోజు దిలీప్ కుమార్ భోజనం చేస్తూ, విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. విద్యార్థులు మాట్లాడుతూ, వారికి నాణ్యమైన భోజనం ఉండట్లేదని,వారానికి ఒకరోజు మాత్రమే, కోడి గుడ్డు పెడుతున్నారని, వారంలో మెనూ ప్రకారం కాకుండా, ఒకటి రెండు కూరలు మాత్రమే పెడుతున్నారని, అలాగే 500 మంది విద్యార్థులు, ఉన్న పాఠశాలలో, ఆరు మాత్రమే టాయిలెట్స్ ఉన్నాయని, మరికొన్ని టాయిలెట్స్ ఉన్న నీరు సౌకర్యం లేక ఇబ్బందులు ఉందని, అలాగే డ్రైనేజీ వాటర్ పోయెటందుకు, డ్రైనేజీ లైన్లు లేకపోవడంతో, నీరు స్కూల్లోనే నిలుస్తుందని, అలాగే స్కూల్ చుట్టూ ఉన్న కాంపౌండ్ వాళ్ళు లేకపోవడంతో, స్కూలు వెనుక, పక్క ఉన్న చెట్ల చెదారంతో, పాములు,తేళ్లు వస్తున్నాయని, విద్యార్థులు భోజనం చేసేయడానికి డైనింగ్ హాల్ లేదని,విద్యార్థులు చెప్పడం జరిగింది.విద్యార్థులు సమస్యలపై దిలీప్ కుమార్ మాట్లాడుతూ, భూపాలపల్లి ప్రభుత్వ పాఠశాల లోనీ అని సమస్యలను,సంబంధిత అధికారులు, డీఈఓ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలను త్వరగా పరిష్కరించాలని, బిఆర్ఎస్వీ విద్యార్థి, విభాగం పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి సీనియర్ నాయకులు, జంగిటి శ్రీకాంత్ పటేల్, ఆకుదారి మనోహర్, భూక్య హరీష్ నాయక్, ప్రేమ్, ప్రశాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్






హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎన్నికల సంగం కార్యాలయం నుండి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం ఓటరు జాభితాపై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్ర ఎన్నికల సంగం సూచన మేరకు బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ, సూపర్ వైజర్లుతో క్రమం తప్పక సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ పూర్తి చేసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే నారాయణ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన పోషణ మాసం ఫోటో ఎగ్జిబిషన్

## 3 రోజుల పాటు పోషకాహారంపై అవగాహన

## ఉత్సాహంగా పాల్గొన్న వివిధ విభాగాల అధికారులు సిబ్బంది

## హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపిన నిర్వాహకులు

ములుగు, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): పోషణ మాసాన్ని పురస్కరించుకొని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన భవన్ లో 3 రోజుల పాటు నిర్వహించిన ఫోటో ఎగ్జిబిషన్ విజయవంతంగా ముగిసినట్లు కార్యక్రమ నిర్వాహకులు శ్రీధర్ సూరునేని నేడొక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా కలెక్టర్ దివాకర టిఎస్ సమక్షంలో 17వ తేదీన ప్రారంభమైన ఫోటో ఎగ్జిబిషన్లో భాగంగా పోషకాహారం విశిష్టతను తెలిపే ప్రత్యేక ఫోమ్ బోర్డ్ ప్రదర్శనతో పాటుగా సెల్ఫీ బూత్, 360లీ కెమెరా సెల్ఫీ విచ్చేసిన వారిని ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు. మంత్రి సీతక్క స్వయంగా 360లీ వీడియో సెల్ఫీ తీసుకోవడంతో పాటుగా వినూత్నంగా ఏర్పాటు చేశారని నిర్వహకులు శ్రీధర్ సూరునేని అభినందించారు. పోషకాహారంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మొలకెత్తిన విత్తనాలు (స్ప్రౌట్స్) రాగి జావాను పేపర్ ప్లేట్లలో మరియు పేపర్ గ్లాసులలో అందించడం వినూత్నమైన నిర్ణయమని ప్రశంసించారు. సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు సైతం ఈ సందర్భంగా చేపట్టారు. 3 రోజుల పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, ప్రజలు అందించిన సహాయ సహకారాల వల్ల కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు పేర్కొంటూ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగుకు ఎకరానికి లక్షన్నర ఆదాయం



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం, నర్సింహులపేట తదితర గ్రామాలు అలాగే నెల్లికుదురు మండలంలో బంజారా, నర్సింహులగూడెం తదితర గ్రామాల్లో పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల క్షేత్రాలను, నూతన రైతులతో సందర్శించి ఆయిల్ పామ్ సాగు చేయాలని మరియు మేలైన యాజమాన్య పద్దతులను తెలిపినారు. ప్రభుత్వం కల్పించే రాయితీలు పొంది ఆయిల్ పామ్ తోటలు నాటలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి టి. విజయపాల్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ అధికారులు నర్మద, అఖిల్, రైతులు కొత్త నరసింహ రెడ్డి, వీసాల రమేష్, వీసాల నాగయ్య, వీసాల కృష్ణయ్య, గట్టయ్య, మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోటల యాజమాన్యంలో మేలైన పద్ధతులు



మహబూబాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): బోర్లు, బావులు కింద ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు, మునగ వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు ఎకరానికి లక్షన్నర ఆదాయం. శుక్రవారం జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న నెల్లికుదురు మండలంలోని పలు మామిడి తోటలను సందర్శించి రైతులకు మామిడి సాగులో మేలైన యాజమాన్య పద్దతులను తెలిపారు. ఈ సందర్భంగా అధికారి రైతులతోసాధారణంగా మామిడి తోటలలో ఎకరానికి 20 లేదా 30 లేదా 40 మొక్కలు నాటుతారు. నూతనంగా ఎకరానికి 70 లేదా 160 మొక్కలను అధిక సాంద్రత పద్ధతిలో నాటి తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ నాణ్యమైన దిగుబడులు పొందుతున్నారు. సంప్రదాయ రకాలు కాకుండా మార్కెట్ లో డిమాండ్ ఉన్న దశేరి, హిమాయత్, కేసరి, అల్ఫోన్సా, బెనేషన్, మల్లికా, గులాబీ, జలాలు, మొదలైనవి సాగు చేస్తున్నారు. మామిడి పునరుద్ధరణ 3 రకాలు ఇరవై సంవత్సరాలు పై బడిన ముదురు తోటలలో ఒక వరుస విడిచి ఇంకొక వరుసలో కొమ్మలు పూర్తిగా తొలగించి, బ్లైటాక్స్ లేదా బోర్డో మిశ్రమం పూయలని, ఐదు నుండి పదిహేను సంవత్సరాలు లోపు ఉన్న చెట్లకి క్రమ పద్ధతిలో లో కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని, శిలీంద్ర నాశిని మందుని స్ప్రే చేయాలన్నారు. టాప్ వర్కింగ్ వున్న తోటలలో వయస్సుతో నిమిత్తం లేకుండా కావలసిన రకాన్ని ఎంపిక చేసుకొని, ఒకే చెట్టు పై కావలసిన రకాలు టాప్ వర్కింగ్ ద్వారా అంటు కట్టుకోవచ్చునని మామిడి కోత తదుపరి సిఫారసు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలు ఎంపిక, కొమ్మ కత్తిరింపులు, సమగ్ర ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. నూతన పద్దతులు అయిన ఫ్రూట్ బ్యాగింగ్, కార్బైడ్ రహితంగా మాగించుట, మేలైన ఇతర యాజమాన్య పద్ధతులు పాటించి, మామిడిలో నాణ్యమైన దిగుబడులతో ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం పొందవచ్చునని అన్నారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి టి. విజయపాల్ రెడ్డి, రైతులు తాళ్ళ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి టిఎల్ఎం మేళా

## విద్యార్థుల అభ్యసన ప్రగతికి కృషి చేయాలి

### ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ జిల్లా, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): స్థానిక సాయిరాం కన్వెన్షన్ నందు 12 మండలాలకు చెందిన మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలు గెలుచుకున్న ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు జిల్లా స్థాయిలో వాటిని ఎగ్జిబిట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ హాజరయ్యారు. %టీఎల్ఎం% ఎగ్జిబిట్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తెలుగు, ఇంగ్లీషు, గణితం, పరిసరాల విజ్ఞానము సంబంధించి ప్రతి మండలానికి పది చొప్పున మొత్తం 120 ఎగ్జిబిషన్ ప్రదర్శించారు. వాటిలో గణితానికి సంబంధించిన కొన్ని ఎగ్జిబిట్స్ ను ఇంచార్జి కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకుని వాటిని తయారు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు చాలా నిష్ణాతులని వారు బోధన అభ్యసన ప్రక్రియలో %టీఎల్ఎం% ఉపయోగించి సమర్థవంత బోధన చేస్తారని కొనియాడారు. చాలా ఎగ్జిబిట్స్ సంబంధించిన వాటిని ప్రతినిత్యం తరగతి గదిలో ప్రదర్శించి విద్యార్థులకు ఇంట్రెస్ట్ ను కలగజేయాలని తెలియజేశారు. ప్రాథమిక స్థాయిలో కృత్యాల ద్వారా ఎక్కువగా నేర్చుకుంటారని. వాటిని డిజిటలైజేషన్ చేసి వాటి ద్వారా నేర్పిస్తే సులభంగా ఇంకా ఎక్కువ నేర్చుకుంటారని తెలియజేశారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ టెక్నాలజీని అందిపుచ్చుకొని వాటిని ఉపయోగిస్తూ %టీఎల్ఎం% తయారుచేసి పాఠశాల తరగతి గదిలో బోధన చేసినట్లయితే 100 శాతం పిల్లలు నేర్చుకుంటారన్నారు. పిల్లల స్థాయికి ఇంట్రెస్ట్ కు అనుగుణంగా టిఎల్ఎం తయారుచేసి అన్ని ప్రాథమిక తరగతిలకు సమర్థవంతంగా బోధించాలని సూచించారు. ఉపాధ్యాయులు స్వంతంగా తయారుచేసిన గణితం, తెలుగు, ఇంగ్లీష్, పరిసరాల విజ్ఞానం నకు సంబంధించిన బోధనభ్యసన సామగ్రి ను పరిశీలించి ఈ %టీఎల్ఎం% మెటీరియల్ ను తరగతి గదిలో ఉపయోగించి విద్యార్థుల అభ్యసన ప్రగతికి కృషి చేయాలని వారిని కోరారు.

ఈ మేళాలో ప్రదర్శించిన అన్ని ఎగ్జిబిట్స్ ను వీడియోలుగా రూపొందించి అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు అందుబాటు ఉంచాలని, అపుడు జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు మంచి అవగాహనతో వారి తరగతి స్థాయి అభ్యసన పలితాలు సాధిస్తారని అన్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ మైన వాటిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమలో %టీఎల్ఎం% మేళా ప్రోగ్రామ్ ఇంచార్జి %ఎంఈఓ% శ్రీనివాస్ , ప్రధానోపాధ్యాయులు రఘుజీ,డా.వెంకటేశం, రాజపాల్ రెడ్డి,సుధాకర్, రాజేంద్రకుమార్, ఉపాధ్యాయులు వసంత, పద్మ, హిమబిందు,రాంబాబు పాల్గొనగ డా.అనిత, డా. దుర్గాప్రసాద్, డా.నరసింహారావు, ఝాన్సీ లక్ష్మీ భాయ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.



# ఓటరు జాబితాలు సరి పోల్చే ప్రక్రియను నిర్వహించాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

## జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్




హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): 2002, 2025 ఓటరు జాబితాలు సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ నెల 24వ తేదీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీఓ అలివేలు, తహశీల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

## పెట్టుబడులే లక్ష్యంగా టూరిజం కాన్క్లేవ్ నిర్వహణ



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామని, పర్యాటకంలో పెట్టుబడులే లక్ష్యంగా త్వరలోనే తెలంగాణలో అత్యున్నత స్థాయి టూరిజం కాన్క్లేవ్‌ను నిర్వహించనున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ట్రావెల్ టూరిజం ఫెయిర్ 2025 ప్రారంభోత్సవంలో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కొత్త టూరిజం పాలసీ ద్వారా పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తోందని చెప్పారు. వివిధ వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టులతో ముందుకు రావాలనుకునే యువ పారిశ్రామికవేత్తలకు ఇది విస్తృతమైన అవకాశాలను కల్పిస్తోందని తెలిపారు. టూరిజం రంగంలో పెట్టుబడులు పెట్టాలని, వారికి పూర్తిగా మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోనే త్వరలో ఒక ఉన్నత స్థాయి టూరిజం కాంక్లేవ్‌ను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం చర్చలకు, పెట్టుబడి ప్రణాళికలకు, వ్యూహాత్మక భాగస్వామ్యాలకు ఒక ప్రత్యేక వేదికగా నిలుస్తుందని వెల్లడించారు. ప్రపంచస్థాయి పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని వనరులు తెలంగాణలో ఉన్నాయని, అయితే రాష్ట్ర పర్యాటకానికి అనుకున్న స్థాయిలో ప్రచారం లభించడకపోవడమే అసలైన లోటన్నారు. మీరు మా రాష్ట్రాన్ని అన్వేషించే టప్పుడు, మా పర్యాటక అవకాశాలను ప్యాకేజ్ చేయటంలో భాగస్వాములు కావాలని, తెలంగాణకు బ్రాండ్ అంబాసడర్లుగా నిలవాలని టూరిజం, ట్రావెల్స్, హస్పిటాలిటీ ఎగ్జిబిటర్లు, ప్రతినిధులకు మంత్రి పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 21 నుంచి 30 వరకు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతాయని, బతుకమ్మ వేడుకలను చారిత్రక వేయి స్తంబాల గుడి వద్ద ప్రారంభిస్తున్నామని, ఈ పూల పండుగను ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా ఆస్వాదించి, దాని వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలని కోరారు.

# మునుగోడు అభివృద్ధిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొత్త డిమాండ్

## యెన్నం శ్రీనివాసరెడ్డి వ్యాసాన్ని ప్రస్తావిస్తూ ట్వీట్



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి నిధుల విషయంలో సొంత ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరో సారి సంచలన ట్వీట్ చేశారు. నియోజకవర్గాల్లో స్థానిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలన్నారని ఓ పేపర్‌లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి రాసిన వ్యాసాన్ని ఆయన పోస్ట్ చేశారు. అసెంబ్లీ నియోజకవర్గంలోని స్థానిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలంటూ యెన్నం శ్రీనివాసరెడ్డి చేసిన సూచనను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం కూడా ఇదే అని నేను భావిస్తున్నాను. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఉపయోగపడతాయని అన్నారు. సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వ్యవహరించాలి అని ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# ప్రణాళికబద్ధంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ప్రణాళిక బద్ధంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లు మరియు డీఈవోలు, ఈఆర్ ఓ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి ఈ వీసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో సరిపోల్చు కోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని

ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఈఆర్ ఓ లు, ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, రెవెన్యూ డివిజనల్ అధికారులు సత్య పాల్ రెడ్డి, ఉమారాణి, తహసిల్దార్లు ఇక్బాల్, విజయ్ సాగర్, రవిచంద్ర రెడ్డి కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి రంజిత్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహించగా నిబంధనలను అనుసరించి ఆమోదయోగ్యమైన అన్ని దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూభారతి దరఖాస్తులు, ఇప్పటివరకు పరిష్కరించిన వాటి సంఖ్య, ఇంకా పరిష్కారమయ్యే దరఖాస్తులు, 22( ఏ) కిందకు వచ్చే భూములు, సాదా బైనామా, ఫారెస్ట్ భూములు, శిఖం, అసైన్డ్ భూములు, తదితర రెవెన్యూ అంశాలపై హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మండలాల వారీగా భూభారతి దరఖాస్తులు, పరిష్కరించిన దరఖాస్తులు, ప్రభుత్వ భూములకు సంబంధించిన వివరాలను, సాదా బైనామా దరఖాస్తుల గురించి తహసీల్దార్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. జిల్లాలోని మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ, చెరువు శిఖం, అసైన్డ్, తదితర ప్రభుత్వ భూముల వివరాలను అందజేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 డేటాతో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్టిఓ మధు, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఏఈఆర్వోలు ధారా ప్రసాద్, పుల్లయ్య, తదితరులు మరియు ఎన్నికల నిర్వహణ సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

# 'పాకిస్థాన్‌లో సొంత ఇంట్లో ఉన్న ఫీలింగ్'

- మరో వివాదానికి తెరలేపిన కాంగ్రెస్ చీఫ్ సామ్ పిత్రోడా



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ సామ్ పిత్రోడా మరో కొత్త వివాదానికి తెరలేపారు. ఇటీవల దాయాది దేశంలో పర్యటించిన ఆయన.. పాకిస్థాన్ పర్యటనలో తనకు సొంత ఇంట్లో ఉన్నట్టే అనిపించిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా దుమా ఓరం రేపాయి. పాకిస్థాన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సానుకూల వైఖరి కనబరుస్తుందని బీజేపీ విమర్శించింది. తాజాగా ఫారిన్ పాలసీపై మాట్లాడిన సామ్ పిత్రోడా.. పొరుగుదేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్‌లతో సంబంధాలు మెరుగుపర్చుకోవడానికి భారత్ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల్లో పర్యటించినప్పుడు తన వ్యక్తిగత అనుభవాలను గురించి ఆయన పంచుకున్నారు. 'నేను పాకిస్థాన్‌కు వెళ్లాను. కచ్చితంగా ఈ విషయం మీకు చెప్పాలి. అక్కడ నేను సొంత ఇంట్లో ఉన్నట్టు అనుభూతి చెందాను. నేను బంగ్లాదేశ్‌కు వెళ్లాను. నేపాల్‌కు వెళ్లాను. అక్కడ కూడా ఇంట్లో ఉన్న అనుభూతే కలిగింది' అని వ్యాఖ్యానించారు. భారత ప్రజల జీన్స్, ఆయా దేశాల ప్రజల జీన్స్ ఒకటేనని, ఈ అన్ని దేశాల మధ్య దగ్గరి సంబంధాల కోసం సాంస్కృతిక సారూప్యతలు కూడా ఉన్నాయని సామ్ పిత్రోడా వ్యాఖ్యానించారు. అయితే ఉగ్రవాదం, హింస లాంటి కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని అంగీకరించారు. అయితే పాకిస్థాన్‌ను పొగుడుతూ పిత్రోడా చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుపడుతోంది. ఇందులో ఆశ్చర్యమేమీ లేదని కాంగ్రెస్ మొదటి నుంచి పాకిస్థాన్‌పట్ల సానుకూల వైఖరే కనబరుస్తోందని విమర్శించింది.

## పాకిస్థాన్‌లో హాఫీజ్ సయీద్‌ను కలిసినందుకు

# మన్మోహన్‌సింగ్ కృతజ్ఞతలు

- జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ చీఫ్ యాసిన్ మాలిక్ సంచలన విషయాలు వెల్లడి
- అఫిడవిడ్ ప్రతిని బీజేపీ నేత అమిత్ మాలవీయ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** జైలులో ఉన్న కశ్మీర్ వేర్పాటువాద నేత, జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ చీఫ్ యాసిన్ మాలిక్ సంచలన విషయం వెల్లడించారు. 26/11 ముంబై దాడుల ప్రధాన సూత్రధారి హాఫీజ్ సయీద్‌ను 2006లో పాకిస్థాన్‌లో తాను కలుసుకున్నందుకు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తనకు కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు. గత ఆగస్టు 25న ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో యాసిన్ మాలిక్ ఈ విషయం తెలిపారు. ఈ అఫిడవిడ్ ప్రతిని బీజేపీ నేత అమిత్ మాలవీయ షేర్ చేశారు. పాకిస్థాన్ నుంచి తాను న్యూఢిల్లీకి తిరిగి రాగానే డీబ్రీఫింగ్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా ఐబీ స్పెషల్ డైరెక్టర్ వీకే జోషి తనను న్యూఢిల్లీలోని ఓ హోటల్‌లో కలిశారని, ప్రధానిని కలిసి ఆ వివరాలు తెలియజేయాల్సిందిగా తనను కోరారని యాసిన్ మాలిక్ తెలిపారు. అదే రోజు సాయంత్రం తాను మన్మోహన్ సింగ్‌ను కలిసినట్టు చెప్పారు. అప్పుడు జాతీయ భద్రతా సలహాదారు ఎన్‌కె నారాయణ్ కూడా అక్కడే ఉన్నారని అన్నారు. హాఫీజ్ సయీద్‌తో సమావేశం వివరాలను చెప్పినప్పుడు తన ప్రయత్నాలు, అంకితభావాన్ని వారు ప్రశంసించారని చెప్పారు. ఐడీ స్పెషల్ డైరెక్టర్ వీకే జోషి విజ్ఞప్తితోనే తాను హాఫీజ్‌ను, ఇతర పాక్ మిలిటెంట్ లీడర్లను కలిసానని, అయితే ఆ తర్వాత దురదృష్టవశాత్తూ తాను పాల్గొన్న సమావేశాన్ని వేరే కోణంలోంచి చిత్రీకరించారని మాలిక్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో 2006 జరిగిన సమావేశానికి వెళ్లడం తాను వ్యక్తిగత చొరవతో తీసుకున్నది కాదని, పాకిస్థాన్‌తో 'అనధికారిక' శాంతి ప్రక్రియలో భాగంగానే భారత ఇంటెలిజెన్స్ అధికారుల విజ్ఞప్తి మేరకే జరిగిందని యాసిన్ మాలిక్ వెల్లడించారు. పాక్ ప్రధానితో సహా ఫహీజ్ సయీద్, ఇతర పాక్ మిలిటెంట్ లీడర్లను కలుసుకోవడం వల్ల కశ్మీర్ అంశంపై శాంతి ప్రక్రియకు ప్రధాని మన్మోహన్‌కు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఐడీ ప్రత్యేక డైరెక్టర్ వీకే జోషి తనను ఢిల్లీలో కలిసి కోరినట్టు తెలిపారు. అందుకు అంగీకరించిన తాను సయీద్, ఇతర నేతలను పాకిస్థాన్‌లో జరిగిన యునైటెడ్ జిహాద్ కౌన్సిల్ సమావేశంలో కలుసున్నానని వెల్లడించారు. ఇది బహిరంగంగానే జరిగిదని, సమావేశం వివరాలను కూడా తాను భారత అగ్రనాయకత్వానికి తెలియజేశానని చెప్పారు. తనపై బనాయించిన కసులో 2006 సమావేశాన్ని ఎంతమాత్రం పరిగణనలోకి తీసుకోరాదని యాసిన్ మాలిక్ పేర్కొన్నారు. ఇది తనను వంచించడమే అవుతుందన్నారు. తనను శాంతి, సామరస్యానికి పాటుపడిన వ్యక్తిగానే చూడాలన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా పాక్ సమవేశం జరిగిన 13 ఏళ్ల తర్వాత, అది కూడా 370వ అధికరణ, 35ఎ అధికరణ రద్దుకు ముందు తనపై కేసు బనాయించి, తనపై టెర్రరిస్టు ముద్ర వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టెర్రర్ ఫండింగ్ కేసులో 2017లో యాసిన్ మాలిక్‌కు జీవిత ఖైదు విధించారు. అయితే శిక్షను మరింత పెంచి మరణశిక్ష విధించాలని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఢిల్లీ హైకోర్టును ఇటీవల కోరింది. దీనిపై నవంబర్ 10వ తేదీలోగా జవాబివ్వాలని యాసిన్ మాలిక్‌ను కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో యాసిన్ మాలిక్ తాజా అఫిడవిట్‌ను దాఖలు చేశారు. 2022లో విచారణ కోర్టు యాసిన్ మాలిక్‌ను టెర్రర్ ఫండింగ్ కేసులో దోషిగా నిర్ధారిస్తూ యావజ్జీవ ఖైదు విధించింది. మరణశిక్ష విధించేందుకు అర్హమైన అరుదైన కేసుగా ఈ కేసును భావించడం లేదని స్పష్టం చేసింది. కశ్మీర్‌లో అశాంతిని సృష్టించేందుకు పాకిస్థాన్ బేస్డ్ గ్రూపులతో యాసిన్ మాలిక్, హాఫీజ్ సయీద్, సైయద్ సలాహుద్దీన్, షబీర్ షా కుట్ర పన్నినట్టు ఎన్ఐఏ ఆరోపణగా ఉంది. కాగా, జేకేఎల్ఎఫ్‌పై నిషేధాన్ని 'ఉప' ట్రిబ్యునల్ ఇటీవల మరో ఐదేళ్లపాటు పొడిగించింది.

## మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** పాఠశాలలకు, కళాశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విమానాశ్రయాలకు, హైకోర్టులకు ఇలా వరుసగా బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా మద్రాస్ హైకోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మద్రాస్ హైకోర్టు అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. కోర్టు ప్రాంగణంలోని లాయర్లను బయటకు పంపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇవాళ ఉదయం బాంబే హైకోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. కోర్టును బాంబులతో పేల్చేస్తామని శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అదనంగా పోలీస్ బలగాలను రప్పించి ముందుజాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. వారం వ్యవధిలో బాంబే హైకోర్టుకు బెదిరింపులు రావడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

## గవర్నర్‌తో కజకిస్తాన్ రాయబారి భేటీ

### తెలంగాణ, కజకిస్తాన్ మధ్య కీలక ఒప్పందం



**హైదరాబాద్, సెప్టెంబరు19:** భారతదేశంలోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ రాయబారి అజామత్ యెస్కారయేవ్ సెప్టెంబర్ 18, 19 తేదీలలో హైదరాబాద్‌కు అధికారిక పర్యటనకు వచ్చారు. వాణిజ్యం, పెట్టుబడి, ఆరోగ్య సంరక్షణ, విద్య, పునరుత్పాదక ఇంధనం, కనెక్టివిటీ రంగాలలో కజకిస్తాన్ రిపబ్లిక్–తెలంగాణ రాష్ట్రం మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. తన పర్యటన సందర్భంగా, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్‌లో ఆయన కలుకున్నారు. ఈ సమావేశంలో, తెలంగాణ–కజకిస్తాన్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులలో జరుగుతున్న పరిణామాలను గవర్నర్ వివరించారు. కీలక రంగాలలో సహకారం కోసం ఉన్న అపారమైన అవకాశాలను ఆయన వివరించారు. అనంతరం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ కాన్సులేట్‌ను ఆయన సందర్శించారు. నగరంలోని ప్రముఖ సంస్థలు, కార్పొరేషన్ల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహించారు. ప్రయోగశాలలు–ఔషధ సహకారాన్ని పెంపొందించడానికి కజకిస్తాన్‌లో యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియంట్స్ తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంపై చర్చలు జరిపారు. హైదరాబాద్‌ను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా గుర్తించడం, అపోలో హాస్పిటల్స్, KIMS హాస్పిటల్స్, నెఫ్రోప్లస్ ప్రతినిధులతో రాయబారి కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు. వైద్య విద్య, చికిత్స, ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలలో భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లడంలో కజకిస్తాన్ ఆసక్తిగా ఉందని తెలిపారు.



# చిక్కుల్లో రాహుల్‌గాంధీ

### ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై అంజనీ మిశ్రా అసహనం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత దేశం నలుమూలల నుంచి నిరంతరాయంగా కాల్స్ వస్తున్నట్లు చెప్పారు. ఆ ఫోన్ నంబర్‌ను తాను 15 ఏళ్లుగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ఓటరు తొలగింపుకు సంబంధించి తాను ఎలాంటి దరఖాస్తు చేయలేదని వివరించారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో రాహుల్ తన నంబర్‌ను ప్రస్తావించడం చూసి షాక్ అయినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అంజనీ మిశ్రా మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

# పార్టీలు మారడం బట్టలు మార్చుకున్నంత ఈజీ కాదు




హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పార్టీ మారుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై ఈటల రాజేందర్ స్పందించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఆయన సంచలన ట్వీట్ చేశారు. మీడియా, వార్తాపత్రికలు, యూట్యూబ్ ఛానల్ వారికి విజ్ఞప్తి. నేను పార్టీ మారుతున్నానంటూ కొన్ని మీడియా, వార్తాపత్రికలు, యూట్యూబ్ ఛానల్లలో వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నాను. బురద చల్లి కడుక్కోమనటం. బట్ట కాల్చి మీద వేయడం మంచిది కాదు. నేను మాటలు మార్చే, పార్టీలు మారే వ్యక్తిని కాదు. పార్టీలు మారడం బట్టలు మార్చుకున్నంత ఈజీ కాదు. పార్టీ మారడం జీవితంలో గొప్ప నిర్ణయంగా ఉండాలి. గొప్ప కారణం ఉండాలి. టీఆర్ఎస్ నుంచి కూడా బయటికి పంపిస్తే వచ్చాను తప్ప నా అంతట నేను రాలేదు. నన్ను అక్కున చేర్చుకున్న పార్టీ బీజేపీ. పార్టీ మారుతున్నానంటూ రాస్తున్న వార్తలను, చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. పదే పదే శీల పరీక్ష చేయడం మంచిది కాదు. వ్యక్తిత్వ హననం చేయకండి. ఇక మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అంటూ ఎంపీ ఈటల రాజేందర్ ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# బీసీలంటే అంత చులకనా..?



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై అనిశ్చితి నెలకొంది. బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా ఎటూ తేలకపోవడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మరోవైపు సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. అయినా, రేవంత్ సర్కార్ బీసీ రిజర్వేషన్ల పెంపునకు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలోని తెలంగాణ జాగృతి శుక్రవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా సంచలన ట్వీట్ చేసింది. బీసీలంటే అంత చులకనా? ఏం చేస్తారులే అన్న పట్టింపులేని తనమా! అంటూ ప్రశ్నించింది. స్థానిక ఎన్నికలకు హైకోర్టు పెట్టిన గడువు ముంచుకొస్తోందని బీసీ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తుంటే అందుకు సాకులు, కొర్రీలు పెడుతూ దాట వేస్తున్నారని కామెంట్ చేశారు. ఏది ఏమైనా సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు పెడతామని ఒకరు రిజర్వేషన్ల పెంపు తర్వాతే ఎన్నికలని మరొకరు, పూటకో ప్రకటనతో బీసీ బిడ్డలను వంచిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై సర్కారు నిర్ణయం తీసుకోని పక్షంలో త్వరలోనే మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడిస్తామని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం మరిన్ని ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి హెచ్చరించింది.

# ముస్లిం మైనార్టీలకు రెండు కొత్త పథకాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మైనారిటీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసింది. శుక్రవారం సచివాలయంలో రెండు కొత్త పథకాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రారంభించారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన', 'రేవంతన్నా కా సహారా – మిస్కీన్‌ల కోసం' పేరుతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సంబంధించిన పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ రెండు పథకాలను ముస్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈ రెండు పథకాలు మైనారిటీల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాయన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని వెల్లడించారు. వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలు చిన్న వ్యాపారాలు మొదలుపెట్టి స్వయం ఉపాధి పొందేలా ఇందిరమ్మ యోజన తోడ్పడుతుందని తెలిపారు. ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు ఇవ్వడం వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చి వెంటనే అమలు చేసే నాయకుడు. ఆయన దూరదృష్టి వల్లే ఈ పథకాలు వెలువడ్డాయని పేర్కొన్నారు. ఈ రెండు పథకాలకే ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించడం మైనారిటీల పట్ల అంకితభావానికి నిదర్శనం అని తేల్చారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించి రెండు నెలలు పూర్తి అయిన కొద్ది రోజుల్లోనే ఇలాంటి కొత్త పథకాలు ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. లబ్ధిదారులు ఈ సాయాన్ని కుటుంబాభివృద్ధికి వినియోగించుకోవాలనీ సూచించారు. మైనారిటీల అభివృద్ధి అంటే కేవలం సబ్సిడీలు కాదు, వారిని స్వయం ఉపాధికి దారి చూపడం మా లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ పథకాలు కుటుంబ పోషణకు తోడ్పడటమే కాకుండా, మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచుతాయని అన్నారు. చిన్న వ్యాపారాల ద్వారా సంపాదన పెరిగితే, వారిలోని యువతకు చదువులోనూ, ఉపాధిలోనూ మెరుగైన అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల కలలు సాకారం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఎవరూ వెనుకబడకుండా అందరికీ సమాన అవకాశాలు ఇవ్వడమే మా సంకల్పం అని వెల్లడించారు. ఈ పథకాలు తాత్కాలిక సహాయం మాత్రమే కాదు, మైనారిటీల దీర్ఘకాలిక స్థిరమైన అభివృద్ధికి పునాది అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనారిటీల సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న పథకాలను అమలు చేస్తాం అని హామీ ఇచ్చారు.

**లాంచ్ చేసిన పథకాలు :**

1. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన: వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలకు ఈ పథకం ద్వారా రూ.50,000 ఆర్థిక సాయం.
2. రేవంతన్నా కా సహారా – మిస్కీన్‌ల కోసం: ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు, ఒక్కొక్కరికి ఈ పథకం ద్వారా రూ.1.00 లక్ష గ్రాంట్.

**రిజిస్ట్రేషన్ల వివరాలు :**

ప్రారంభం : **19-09-2025**

చివరి తేదీ : **06-10-2025**

ఆన్‌లైన్ : TGOBMMS వెబ్‌పోర్టల్ (tgobmms.cgg.gov.in) ఆఫ్‌లైన్ దరఖాస్తులు పరిగణలోకి తీసుకోరు.



# యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్

## విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన ఆరాధ్య క్రికెటర్ అని విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ తెలిపాడు. యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్స్‌లతోటే తాను క్రికెటర్ కావాలనుకున్నానని, టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాలనుకున్నానని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగాడు. పసికూన యూఏఈతో పాటు దాయాదీ పాకిస్థాన్ బౌలర్లను చెడుగుడు ఆడాడు. యూఏఈతో మ్యాచ్‌లో ఎదుర్కొన్న తొలి రెండు బంతులనే సిక్సర్, ఫోర్‌గా మలిచిన్ అభిషేక్ 13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31 పరుగులతో చిన్నపాటి తుఫాన్ సృష్టించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో షాహిన్ షా అఫ్రిదిని చితక్కొట్టాడు. ఇన్నింగ్స్ తొలి రెండు బంతులను 4, 6గా తరలించాడు. అతని మరుసటి ఓవర్‌లో మరో సిక్స్, బౌండరీ బాదాడు. 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30 పరుగులు చేసి వెనుదిరిగాడు. దాంతో షాహిన్ షా అఫ్రిది ఊపిరి పీల్చుకున్నాడు. అతని ఫియర్‌లెస్ గేమ్ అభిమానులతో పాటు ప్రత్యర్థి ఆటగాళ్లను ఆకట్టుకుంది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా కెరీర్ ప్రారంభించిన అభిషేక్ శర్మ యువరాజ్ సింగ్ మార్గదర్శకంలో విధ్వంసకర బ్యాటర్‌గా మారాడు. అభిషేక్ శర్మకు యువరాజ్ సింగ్ దగ్గరుండి బ్యాటింగ్ మెళకువలు నేర్పించాడు. అతని గైడెన్స్ అభిషేక్ శర్మకు కలిసొచ్చింది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడిన అభిషేక్.. ఆ ప్రదర్శనతో టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చి అదరగొడుతున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అభిషేక్ శర్మ.. తన మెంటార్ యువరాజ్ సింగ్ తనకు ఎంతో స్ఫూర్తిదాయకమని చెప్పాడు.'యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్. యువీ పా.. ఒకే ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టడం, భారత్ గెలిచిన ప్రపంచకప్ టోర్నీల్లో మెరుగైన ప్రదర్శన చేయడం నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి. ఆ క్షణమే టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. యువీ పాను స్ఫూర్తిగా తీసుకొనే తాను క్రికెటర్‌గా ఎదిగాను.'అని ఓ ఇంటర్వ్యూలో అభిషేక్ శర్మ తెలిపాడు. అరంగేట్ర టీ20 ప్రపంచకప్ 2007లో ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో యువరాజ్ సింగ్ 6 బంతుల్లో 6 సిక్స్‌లు బాదిన సంగతి తెలిసిందే. భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్‌తో పాటు 2011 వన్డే ప్రపంచకప్‌లో యువరాజ్ సింగ్ మెరుగైన ప్రదర్శన చేశాడు. ముఖ్యంగా 2011 వరల్డ్ కప్‌లో క్యాన్సర్‌తో పోరాడుతూనే దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో అతను మైదానంలో రక్తపు వాంతులు చేసుకున్నాడు. అయినా వెనకడుగు వేయకుండా టోర్నీలో కొనసాగి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అనంతరం క్యాన్సర్‌కు చికిత్స తీసుకోని కోలుకున్న యువరాజ్ సింగ్.. మునపటిలా ఆడలేకపోయాడు. దాంతో భారత జట్టుకు దూరమై 2019లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

## శతక్కొట్టిన పడిక్కల్, ధ్రువ్ జురెల్!

సొంతగడ్డపై ఆస్ట్రేలియా-ఏతో జరిగిన తొలి అనధికారిక టెస్ట్‌ను భారత్-ఏ డ్రా చేసుకుంది. లక్నో వేదికగా శుక్రవారం ముగిసిన ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత-ఏ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చింది. నాలుగు రోజుల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల బ్యాటర్లు మెరుగైన ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్-ఏ 98 ఓవర్లలో 532/6 స్కోర్ వద్ద డిక్లేర్ ఇచ్చింది. సామ్ కొన్‌స్టాస్(109), జోష్ ఫిలిప్పే(123 నాటౌట్) శతకాలతో రాణించగా.. కాంప్‌బెట్ కెల్లవ్(88), లియామ్ స్కాట్(81), కూపర్ కొన్నోల్లీ(70) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో హర్ష్‌దూబే మూడు వికెట్లు తీయగా.. గుర్నూర్ బ్రార్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఖలీల్ అహ్మద్‌కు ఒక వికెట్ దక్కింది. అనంతరం భారత్-ఏ తొలి 141.1 ఓవర్లలో 531/7 స్కోర్ వద్ద డిక్లేర్డ్ ఇచ్చింది. దేవదత్ పడిక్కల్(150), ధ్రువ్ జురెల్(140) హాఫ్ సెంచరీలతో రాణించగా.. నారయణ జగదీశన్(73), సాయి సుదర్శన్(73) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(8) తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో కోరే మూడు వికెట్లు తీయగా.. ఓ నీల్, గ్జేవియర్, లియామ్ స్కాట్, కూపర్ కొన్నోల్లీ తలో వికెట్ తీసారు. అనంతరం ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 16 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 56 పరుగులు చేసింది. ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇరు జట్ల అంపైర్లు డ్రాకు అంగీకరించారు. సెప్టెంబర్ 23 నుంచి లక్నో వేదికగానే ఇరు జట్ల మధ్య రెండో అనధికారిక టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా వెటరన్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌తో పాటు మహమ్మద్ సిరాజ్ బరిలోకి దిగనున్నారు. వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు ఈ మ్యాచ్‌తో రిథమ్ అందుకోనున్నారు. ఈ రెండు అనధికారిక టెస్ట్ సిరీస్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లకు వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌లో చోటు దక్కనుంది.

# పసికూనపై చెమటోడ్చి నెగ్గిన సూర్యసేన

**భారత్‌కు టఫ్ ఫైట్ ఇచ్చిన ఒమన్**
**ఓటమే లేకుండా సూపర్-4కు**
**21 పరుగుల తేడాతో విక్టరీ**
**హాఫ్ సెంచరీతో రాణించిన సంజూ శాంసన్**
**బ్యాటింగ్ కే రాని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్**



పసికూనే అయినా ఒమన్ టీం పట్టుదల. చూపించింది. గెలవలేమని ముందే తెలిసినా. ఆటలో పరిణితి చూపించి అందర్నీ ఆకట్టు కుంది. అబుదాబి వేదికగా భారత్, ఒమన్ మధ్య జరిగిన మ్యాచ్ పూర్తిగా ఏకపక్షంగా సాగుతుందీని అంతా అనుకున్నారు. అయితే ఒమన్ మాత్రం అద్భుతమైన పట్టుదల ప్రదర్శించింది. చెత్తషాలకు పోయి వికెట్లు కోల్పోకుండా జాగ్రత్తగా ఆడిన ఆ టీం.. చివర్లో భారీ షాట్లతో విరుచుకుపడింది. ఈ టోర్నీలో ఇప్పటి వరకు టీమిండియా ఆడిన ఆఫ్ మ్యాచ్ ఇదే అనడం అతిశయోక్తి కాదు. అయితే ఈ మ్యాచ్ కూడా గెలిచిన భారత్. గ్రూప్ దశలో ఓటమే లేకుండా సూపర్-4లో అడుగు పెట్టనుంది. ఒమన్ పై టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు. దీన్నొక ప్రాక్టీస్ మ్యాచులానే తీసుకుందనీ చెప్పాలి. ఇప్పటి వరకు టోర్నీలో బ్యాటింగ్ చేసే అవకాశం దాని వాళ్లను ముందుగా పంపింది. ఈ మ్యాచ్‌లో సంజూ కాశాన్ని చక్కగా ఉపయోగించుకున్న సంజూ అనవసరమైన షాట్లకు పోకుండా జాగ్రత్తగా అనాడు. ఒక పక్క అభిషేక్ శర్మ (38), అక్షర్ పటేల్ (26), తిలక్ వర్మ (29) భారీ షాట్లతో విరుచుపడగా.. మరో ఎండ్లో వికెట్ పడకుండా సంజూ కాపాడుతూ వచ్చాకెట్, మిగతా బ్యాటర్లు విఫలమైన చోట తను పట్టు దలగా అడి హాఫ్ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. మిగతా జట్టులో కెప్టెన్ సూర్యకుమార్ మినహా అందరూ బ్యాటింగ్ చేయడం గమనార్హం. 188/8 పరుగుల ఓ మోస్తరు స్కోరు చేసింది. దీంతో భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో చేజింగ్కు ఒమన్ చక్కగా మొదలుపె కోల్పోకుండా 44 పరుగులు చేసిన ఆ జట్టు... తొలి పవర్లోలో వికెట్లేమీ ఆ తర్వాత కూడా ఆచితూచి ఆడింది. ఓపెనర్లు బతీందర్ సింగ్ (32), అమీర్ కలీమ్ (64), హమ్మర్ విల్లా (51) రాణించారు. చివర్లో ఆభించినంత వేగంగా ఆడలేకపోయిన ఒమన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 167/4 స్కోరు మాత్రమే చేసింది. దీంతో భారత్ 21 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**రేపు పాక్ తో ఢీ**

సూపర్-4లో భారత జట్టు తమ తొలి మ్యాచ్ లో ఆదివారం నాడు పాకిస్తాన్తో తల పడనుంది. గ్రూప్ మ్యాచ్ లో పాక్ ఆటగాళ్లకు భారత ప్లేయర్లు హ్యాండ్ షేక్ ఇవ్వకపోవడం చరనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆ తర్వాత జరుగుతున్న మ్యాచ్ కావడంతో ఫ్యాన్స్ కూడా భారత్, పాక్ మ్యాచ్ కోసం ఎగ్జయిటింగ్ ఎదురుచూస్తున్నారు.

## టీ20 క్రికెట్‌లో భారత్ అరుదైన మైలురాయి

భారత క్రికెట్ జట్టు పొట్టి ఫార్మాట్‌లో ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 250 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న రెండో జట్టుగా చరిత్ర సృష్టించింది. ఆసియా కప్ 2025లో భాగంగా శుక్రవారం ఒమన్‌తో గ్రూప్-ఏ మ్యాచ్ ద్వారా టీమిండియా ఈ మైలురాయిని అందుకుంది. ఇప్పటివరకు అత్యధిక టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన రికార్డు పాకిస్థాన్ పేరిట ఉంది. పాక్ జట్టు మె-ుత్తం 275 మ్యాచ్‌లతో ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. పాకిస్థాన్ తర్వాత ఈ ఘనత సాధించిన జట్టుగా భారత్ నిలిచింది. ఈ జాబితాలో న్యూజిలాండ్ మూడో స్థానంలో ఉంది. కివీస్ జట్టు ఇప్పటివరకు 235 టీ20 మ్యాచ్‌లు ఆడింది. వారి తర్వాత వెస్టిండీస్ 228 మ్యాచ్‌లతో నాలుగో స్థానంలో, శ్రీలంక 212 మ్యాచ్‌లతో ఐదో స్థానంలో ఉన్నాయి. సుదీర్ఘకాలంగా టీ20 ఫార్మాట్‌లో నిలకడగా రాణిస్తున్న భారత జట్టు ఈ ఫార్మాట్‌లో మరో మైలురాయిని చేరుకోవడం విశేషం.



## మిచెల్ పెర్రీ విచిత్రమైన రికార్డు

క్రికెట్ చరిత్రలో అరుదైన రికార్డులు ఎన్నో ఉంటాయి. కానీ ఈ రికార్డు మాత్రం ఒక బౌలర్‌కు నిజంగానే షాక్‌నిచ్చింది. ఆస్ట్రేలియా వన్డే కప్‌లో మిచెల్ పెర్రీ అనే బౌలర్ తన బౌలింగ్‌లో ఏకంగా 101 పరుగులు ఇచ్చి, ఒక అరుదైన సెంచరీ నమోదు చేసుకున్నాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న వన్డే కప్‌లో విక్టోరియా జట్టుకు చెందిన బౌలర్ మిచెల్ పెర్రీ ఒక విచిత్రమైన రికార్డును సాధించాడు. బ్యాటింగ్‌లో సెంచరీ చేస్తే గర్వంగా అనిపిస్తుంది, కానీ బౌలర్‌గా సెంచరీ చేస్తే మాత్రం బాధే మిగులుతుంది. పెర్రీ విషయంలో ఇదే జరిగింది. అతను తన బౌలింగ్‌లో ఏకంగా 101 పరుగులు ఇచ్చి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ చెత్త రికార్డుతో అతడి పేరు ఆస్ట్రేలియా వన్డే కప్ చరిత్రలో రెండో అత్యంత ఖరీదైన బౌలర్‌గా నమోదైంది. విక్టోరియా జట్టు తరఫున తస్మానియన్ టైగర్స్ జట్టుపై ఆడుతూ మిచెల్ పెర్రీ 9.3 ఓవర్లలో 101 పరుగులు ఇచ్చాడు. అయితే, అదృష్టం కొద్దీ ఒక పరుగుతో ఆస్ట్రేలియా వన్డే కప్‌లో అత్యంత ఖరీదైన బౌలర్‌గా నిలవకుండా తప్పించుకున్నాడు. ఈ రికార్డు ఇంతకుముందు విక్టోరియా బౌలర్ విల్ సదర్‌లాండ్‌పై ఉంది. సదర్‌లాండ్ 10 ఓవర్లలో 102 పరుగులు ఇచ్చాడు. తస్మానియన్ టైగర్స్ జట్టు 49.3 ఓవర్లలో 381 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఈ భారీ స్కోర్‌కు మిచెల్ పెర్రీ బౌలింగ్ కూడా ఒక కారణం. మొత్తం 381 పరుగులలో పెర్రీ ఒక్కడే 101 పరుగులు ఇచ్చాడు. అయితే, ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. అతను ఈ మ్యాచ్‌లో విక్టోరియా జట్టుకు అత్యంత విజయవంతమైన బౌలర్‌గా కూడా నిలిచాడు. తస్మానియన్ టైగర్స్ కోల్పోయిన 10 వికెట్లలో, 4 వికెట్లు పెర్రీకే దక్కాయి. అంటే, ఒకేసారి అత్యంత ఖరీదైన బౌలర్‌గా, అత్యంత విజయవంతమైన బౌలర్‌గా నిలవడం చాలా విచిత్రం. ఈ మ్యాచ్‌లో తస్మానియన్ బ్యాట్స్‌మెన్‌లు చెలరేగి ఆడారు. ముఖ్యంగా, మాథ్యూ వేడ్ కేవలం 68 బంతుల్లో 6 సిక్స్‌లు, 8 ఫోర్ల సహాయంతో 105 పరుగులు చేసి సెంచరీ సాధించాడు. అతని స్ట్రైక్ రేట్ 154.41గా ఉంది. వేడ్‌తో పాటు, మిచెల్ ఓవెన్ 252కి పైగా స్ట్రైక్ రేట్‌తో 53 పరుగులు చేయగా, నిఖిల్ చౌదరి 49 బంతుల్లో 67 పరుగులు చేశాడు. ఈ విధ్వంసకర బ్యాటింగ్ ముందు పెర్రీ బౌలింగ్ తేలిపోయింది.

# తరచూ వార్తల్లో నిలుస్తున్న పాండ్య




టీమ్ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఈ మధ్య తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. అయితే అది తన ఆట పట్ల కాదు. కాంట్రవర్సీలో విషయంలో. కెరీర్?లో రాణించి నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న పాండ్య, క్రికెట్?తోనే కాదు, వ్యక్తిగత జీవితంతో కూడా వార్తల్లో ఉంటాడు. ఇటీవల నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న తర్వాత, అతడి వ్యక్తిగత జీవితంపై కొత్త రూమర్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. డివోర్స్? తర్వాత హాలీవుడ్ సింగర్, మోడల్ జాస్మిన్ వాలియాతో రిలేషన్?షిప్?లో ఉన్నట్లు, ఆమెతో డేటింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ రిలేషన్ కూడా బ్రేక్ అయ్యిందన్న వార్తలు ఇటీవల వచ్చాయి. అయితే పాండ్య, నటాషాకు విడాకులు ఇవ్వకముందే జాస్మిన్?తో రిలేషన్?షిప్?లో ఉన్నాడా? అన్న కొత్త సందేహాలు తాజాగా పుట్టుకొస్తున్నాయి. దీనికి సోషల్ మీడియాలోని ఓ పోస్టే కారణం. మోడల్ జాస్మిన్ వాలియా ఇటీవల సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేశారు. అయితే ఓ యూజర్ ఈ పోస్ట్?కు చేసిన కామెంట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ కామెంట్ ప్రకారం, ఆమె రిలేషన్?షిప్ దాదాపు రెండు సంవత్సరాలపాటు కొనసాగిందట. అలా అయితే 2024 జూలైలో నటాషా- హార్దిక్ విడాకులు ప్రకటించే కంటే ముందే జాస్మిన్‌తో రిలేషన్ మొదలైందన్న అనుమానం బలపడింది. అయితే ఆ కామెంట్‌ను జాస్మిన్ లైక్ చేయడం దీనికి మరింత బలం చేకూర్చినట్లైంది! దీంతో అభిమానులు ఇది ఓ మౌన అంగీకారమని భావిస్తున్నారు. హార్దిక్-జాస్మిన్ రూమర్స్ కొత్తవి కావు. ముందే వీరిద్దరూ తమతమ గ్రీస్ ట్రిప్‌కు సంబంధించిన ఫొటోలు ఒకే సమయంలో షేర్ చేయడంతో అనుమానాలు మొదలయ్యాయి. తర్వాత దుబాయ్‌లో కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత బీచ్‌లో తీసుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంతేకాదు, హార్దిక్ మ్యాచ్‌లకు జాస్మిన్ ప్రత్యక్షంగా హాజరై స్టాండ్స్‌లో చీర్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి. 2025లో ఐపీఎల్?లోనూ ముంబయి ఇండియన్స్? మ్యాచ్?లకు జాస్మిన్ వాలియా హాజరైంది. అప్పుడు కూడా ఈ విషయం చర్చనీయాంశమైంది. కోల్?కతాతో మ్యాచ్?లో ఏకంగా జాస్మిన్ ముంబయి ఇండియన్స్ టీమ్ బస్సులో కనిపించింది. ప్లేయర్ల కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించింది. సాధారణంగా అది కుటుంబ సభ్యులకే కేటాయించిన బస్ అయినా, జాస్మిన్ అందులో ఉండటం డేటింగ్ నిజమే అని అనుకున్నారు. హార్దిక్ పాండ్య- నటాషా స్టాంకోవిక్ 2020లో పెళ్లి చేసుకున్నారు. అదే ఏడాది అగస్త్య అనే కొడుక్కి తల్లిదండ్రులయ్యారు. 2023లో మరోసారి ఉదయపూర్‌లో ఘనంగా పెళ్లి వేడుక నిర్వహించారు. కానీ 2024లో విడాకుల ప్రకటన చేశారు. ఆ సమయానికి వారి మధ్య ఉన్న విభేదాలు కొత్తవేమీ కావని, చాలా కాలం క్రితమే ప్రారంభమయ్యాయని ఇప్పుడు అభిమానులు చర్చిస్తున్నారు. నటాషా - హార్దిక్ విడాకుల తర్వాత, జాస్మిన్ వాలియా రిలేషన్ అంటూ రూమర్స్ బయటకు వచ్చాయి. ఇప్పుడు మరో మోడల్ నటి మహికా శర్మతో కూడా ఆయన పేరు లింక్ అవుతోంది. దీంతో అభిమానుల్లో కొత్త సందేహం మొదలైంది. నటాషా, జాస్మిన్ సంబంధాల మధ్యే ఆయన కొత్త లవ్ స్టోరీ ప్రారంభమైందా అని ప్రశ్నలు వేస్తున్నారు. అయితే ఈ పుకార్లపై హార్దిక్ ఇప్పటిదాకా ఎటువంటి రియాక్షన్ ఇవ్వలేదు. జాస్మిన్ కూడా ప్రత్యక్షంగా ఏం చెప్పలేదు. కానీ సోషల్ మీడియాలో వచ్చే సంకేతాలు మాత్రం అభిమానుల్లో కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి. ఇలా క్రికెట్?తోపాటు హార్దిక్ వ్యక్తిగత జీవితం కాంట్రవర్సీకి గురవుతున్నాడు. ఇది అతడి ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో అనేలా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



# రికార్డులు సృష్టిస్తున్న మిరాయ్

యంగ్ హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్‌గా నటించారు. సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఐదు రోజుల్లోనే 100 కోట్ల మార్క్ దాటగా, 7 రోజుల్లో రూ. 112.10 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టర్ ద్వారా షేర్ చేశారు. తెలుగు సినీ రంగంలో కొత్త ప్రయోగాలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. మంచి కంటెంట్‌తో వస్తే హీరో ఎవరన్నది పట్టించుకోకుండా హిట్ చేస్తామని ప్రేక్షకులు మరోసారి నిరూపించారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే 'మిరాయ్'. తేజ సజ్జా హీరోగా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్ పాత్రలో నటించిన ఈ చిత్రం వసూళ్ల పరంగా మాత్రమే కాకుండా, కంటెంట్ పరంగా కూడా ప్రశంసలు అందుకుంది. సైన్స్ ఫిక్షన్, యాక్షన్, భావోద్వేగాల మేళవింపుగా సాగే ఈ కథలో 'మహాబీర్ లామా' పాత్రలో మంచు మనోజ్ కొత్తగా కనిపించగా తేజ సజ్జా మరోసారి తన నటనతో యూత్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని విజువల్స్, కథనం, టెక్నికల్ ప్రెజెంటేషన్‌తో కొత్త రేంజ్‌లో సినిమాను తీర్చిదిద్దాడు. వీఎఫ్ఎక్స్ వర్క్, యాక్షన్ సీక్వెన్సులు హాలీవుడ్ స్థాయిలో ఉండటంతో ప్రేక్షకులు వెండితెరపై మళ్లీ మళ్లీ చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్‌తో రాజీ లేకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇందులో రితికా నాయక్ , శ్రియా చరణ్, జగపతిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

# కుర్రకారులకు హీటెక్కిస్తున్న అనుపమ పరమేశ్వరన్



అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సింపుల్‌గా కనిపిస్తూనే కుర్రకారు మనసుదోచేస్తుంది ఈ బ్యూటీ. తాజాగా ఈ అమ్మడు చుడీదార్‌లో తన అంద చందాలతో మతి పోగొడుతుంది. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి. బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా రెండు సినిమాలతో ఆడియన్స్ ముందుకు వచ్చింది. అందులో ఒకటి డిజాస్టర్ అయినా మరో మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఈ బ్యూటీ కెరీర్ మరింత ఫామ్‌లోకి వచ్చిందనే చెప్పాలి. ప్రేమమ్ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయమైన చిన్నది అనుపమ పరమేశ్వరన్, ఈ అమ్మడు మొదటి సినిమాతో మంచి ఫేమ్ తెచ్చుకుంది. దీంతో వరసగా ఆఫర్స్ అందుకుంటూ, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా తన సత్తా చాటుతుంది. రీసెంట్‌గా పరదా మూవీతో తెలుగు అభిమానులను పలకరించింది ఈ బ్యూటీ కానీ ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. కానీ కిష్కిందపురి సినిమాతో బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకొంది. ఈ అమ్మడు డీజే టిల్లు స్క్వేర్ మూవీతో మంచి ఫాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయ్యారు.దీంతో ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ అందుకుంటూ బ్లాక్ బస్టర్స్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంటుంది. సక్సెస్ జోష్‌లో ఉన్న ఈ చిన్నది తాజాగా చుడీదార్‌లో తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తూ నెట్టింట హల్ చల్ చేస్తుంది.

# దమ్మురేపుతున్న శాన్వీ శ్రీవాస్తవ



ఈ బ్యూటీ చేసింది తెలుగులో నాలుగు సినిమాలే.. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కొన్ని సినిమాల్లో తన అందంతో ప్రేక్షకులను కవ్వించింది. కానీ చేసిన సినిమాల్లో మొదటి సినిమా తప్ప మిగిలినవి అన్ని ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఆమె తెలుగు సినిమాలకు పూర్తిగా దూరం అయ్యింది. ఇంతరభాషల్లో సినిమాలు చేస్తుంది. కానీ అక్కడ కూడా స్టార్ గా ఎదగలేకపోయింది. లవ్లీ సినిమా గుర్తుందా.? ఆది సాయి కుమార్ హీరోగా నటించిన ఈ సినిమాకు బీఏ జయ దర్శకత్వం వహించారు. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించింది శాన్వీ శ్రీవాస్తవ. తొలి సినిమాతోనే తన క్యూట్ పర్ఫామెన్స్ తో కవ్వించింది. ఆతర్వాత ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ వచ్చాయి. సుశాంత్ అడ్డా, మంచు విష్ణు రౌడీ, మరోసారి ఆదితో ప్యార్ మే పడిపోయానే సినిమాల్లో నటించింది. కానీ అవేమి వర్కౌట్ కాలేదు. దాంతో కన్నడ ఇండస్ట్రీకి వెళ్ళింది. అక్కడ కాస్త పర్లేదు అనిపించుకుంది. ఆ మధ్య అతడే శ్రీమన్నారాయణ డబ్బింగ్ మూవీతో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ సమయంలో శాన్వీ మాట్లాడుతూ తెలుగులో అవకాశాలు రావడం లేదు అని కన్నీళ్లు పెట్టుకుంది. తనకు ఎందుకు ఛాన్స్ లు రాలేదో అర్థం కావడం లేదు అని స్టేజ్ పైనే కన్నీళ్లు పెట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు కన్నడలోనే సినిమాలు చేస్తుంది. అక్కడ కూడా ప్రస్తుతం శాన్వీ శ్రీవాస్తవకు చెప్పుకోదగ్గ సినిమాలు రావడం లేదు. సోషల్ మీడియాతోనే ఈ చిన్నది కాలం గడిపేస్తుంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.

# జూనియర్ ఎన్టీఆర్‌కు గాయం..



టాలీవుడ్ అగ్ర హీరో జూనియర్ ఎన్టీఆర్ స్వల్పంగా గాయపడ్డారు. హైదరాబాద్ నగరంలో ఒక వాణిజ్య ప్రకటన చిత్రీకరణ జరుగుతుండగా ఆయన కాలికి స్వల్ప గాయమైంది. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్న సమయంలో కిందపడటంతో గాయమైంది. వెంటనే వ్యక్తిగత సిబ్బంది ప్రైవేటు ఆసుపత్రికి తరలించింది. ఎన్టీఆర్‌కు చిన్న గాయ-ంమే అయిందని, అభిమానులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని చిత్ర పరిశ్రమ వర్గాలు తెలియజేస్తున్నాయి. ఎన్టీఆర్ అనారోగ్యంపై వచ్చే ఊహాగానాలను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ క్షేమంగానే ఉ న్నారని, కంగారు పడాల్సిన అవసరం ఏమీ లేదని ఆయన సన్నిహిత వర్గాలు కూడా చెబుతున్నాయి. ఈ విషయం తెలియడంతో అభిమానులు సామాజిక మాధ్యమాల ద్వారా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463